

# లారీనే ఎత్తుకెళ్లిన దుండగులు..!

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 24 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 127

# లెక్కలు కట్టలేక తల పట్టుకుంటున్న నేతలు

## - తీసుకున్న దానికి వచ్చిన ఓట్లకు సరిపోకపోతే ఎలా అని ఆందోళన

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)



జిల్లాలో రాజకీయ వ్యవహారాలపై వాడి వేడిగా చర్చలు సాగుతూనే ఉన్నాయి. ఏ నియోజకవర్గంలో ఎవరు గెలుస్తారు ? ఎవరు ఓడుతారు ? అనే దానిపై ఎక్కడ చూసినా విపరీతమైన వాదనలు, చర్చలు కనిపిస్తున్నాయి. గ్రామాలు మొదలు కొని నగరాల దాకా కుర్రాళ్ళు మొదలుకొని ముసలోళ్లదాకా గెలుపోవటములపై ఎడతెరిపి లేని చర్చ జరుగుతోంది. ఇదే క్రమంలో బెట్టింగ్ ల జోరు తారాస్థాయికి చేరుకుంది. ప్రకాశం జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి అంటూ ఒకరు బెట్టు కడితే ఫలానా నియోజకవర్గంలో ఇంత మెజార్టీతో అభ్యర్థి గెలవబోతున్నాడు అంటూ మరికొందరు బెట్టింగ్ లు వేస్తున్నారు. చివరకుగ్రామాల్లో ఓట్లు ఎవరికి ఎక్కువ పడ్డాయి అనే దాని పైన కూడా బెట్లు కట్టే పరిస్థితి కి వ్యవహారం ఎగబాకింది. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో దాదాపు ఆరింట్లో విజయం సాధిస్తామని తెలుగుదేశం పార్టీ ధీమాగా ఉంటే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా ఐదు నుంచి ఏడు వరకు తమ ఖాతాలోనే పడతాయి అంటూ ఆశలు పెట్టుకుంది. ఇప్పటికే పలు నివేదికలు పలు సర్వేల ఆధారంగా పశ్చిమాన వైసిపికి కాస్త అనుకూలంగా ఉన్నప్పటికీ, తూర్పున టిడిపికి ఎదురులేదని స్పష్టమవుతుంది. ఇదంతా ఒక ఎత్తైతే వార్డుల వారీగా, గ్రామాల వారీగా బూతుల వారీగా మాకు ఇన్ని ఓట్లు ఉన్నాయి, ఇన్ని ఓట్లు మనకే పడతాయంటూ ఓట్లకు నోట్లు తెచ్చుకున్న నాయకులు ఇప్పుడు తర్జనభర్జనలు పడుతున్నారు. భవిష్యత్తు ఏంటా అంటూ ఎదురు చూస్తున్నారు. ఇంతకీ వారికి వచ్చిన బాధ ఏంటంటే తాము 100 ఓట్లకు డబ్బులు తెచ్చి ఇచ్చింది ఎంత మందికి ? పంచింది ఎంత మందికి ?

2లో

# అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

## - సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావు




అగ్ని న్యూస్,పొదిలి: సర్కిల్ పరిధిలోని పొదిలి, కొనకనమెట్ల,తర్లుపాడు మండలాల్లో జూన్ 4వ తేదీన ఎలక్షన్స్ ఫలితాల్లో భాగంగా ఆంక్షలు విధించినట్లు మీడియా సమావేశంలో పొదిలి సీఐ మల్లికార్జునరావు తెలిపారు.గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని అలా కాక అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ మల్లికార్జున హెచ్చరించారు.గ్రామాల్లో ఫలితాల సందర్భంగా ఎటువంటి ఊరేగింపులు, ర్యాలీలు పర్మిషన్ లేవని అలా కాదని ఎవరైనా నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని

2లో

# మామూళ్ల మత్తులో అధికారులు

## - తూతూమంత్రంగా కేసు నమోదు

అగ్ని న్యూస్,రాచర్ల: మండలంలోని గుడిమెట్ల చెరువులో నుంచి అక్రమంగా ఇటుక బట్టీలకు మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్ లను ఇరిగేషన్ అధికారులు పట్టుకున్నారు. ప్రతిరోజు గిద్దలూరు మండలం వెల్లుపల్లి, యడవల్లి చెరువు,అక్కపల్లి చెరువు, నల్లగుంట్ల చెరువు, కొమరోలు చెరువు, రెడ్డిచర్ల చెరువు లలో నుంచి వందల ట్రాక్టర్ల మట్టిని తరలిస్తున్న పట్టించుకోని అధికారులు, ఒకటి రెండు పట్టుకుని తూతూ మంత్రంగా కేసు నమోదు చేయడం పట్ల జనం విమర్శలు గుప్పిస్తున్నారు. దానికి గల కారణాలు వారికే తెలియాలి అని ప్రజలు విమర్శిస్తున్నారు.



## లారీనే ఎత్తుకెళ్లిన దుండగులు..!

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్, దోర్నాల: దోర్నాల లో గురువారం తెల్లవారు జామున యాసీన్ ఖాన్ అనే వ్యక్తి లారీని గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ క్రమంలో దుండగులు లారీని కర్రోల గ్రామం వద్ద పొలాల్లో ఆపి టైర్లు, డీజిల్, ఇతర సామాగ్రిని తీసుకువెళ్ళారు.సుమారు రూ.3 లక్షల మేరా నష్టం వాటిల్లిందని లారి యజమాని వాపోయాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఏకంగా ఎత్తుకెళ్లడంతో ఒక్కసారిగా స్థానికులు షాక్ అయ్యారు.

## లెక్కలు కట్టలేక తల పట్టుకుంటున్న నేతలు

మొదటి పేజి తరువాయి

అని మధన పడుతున్నారు.కొందరు నాయకులు డబ్బులు తెచ్చుకొని పంచలేదనేది ఒక వాదన. ఇక జనం కూడా ఇరు పార్టీల దగ్గర్నుంచి డబ్బులు తీసుకోవడం, ఇష్టమైన వాళ్లకు ఓట్లేయడం రివాజ్ గా తీసుకున్నారు. కొన్ని పార్టీలకు సంబంధించిన నాయకులైతే పెద్ద సంఖ్యలో డబ్బులు తెచ్చుకొని సగం కూడా పంచకుండా మిగతా సగం బొక్కేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వార్డుల్లో మనకే మెజార్టీ వస్తుందని అధినాయకుడు వద్ద గొప్పలు చెప్పుకోవడం జరిగిపోయింది, అయితే వచ్చే నెల నాలుగున వీరి బండారం బయటపడుతుంది. ఇచ్చిన డేటా కు దగ్గర దగ్గరగా ఉంటే పెద్ద ఇబ్బంది లేదు,అలా కాకుండా పూర్తి వ్యతిరేకంగా ఉంటే ఇబ్బందులు తప్పేలా లేదు. ఇలా గ్రామాల్లో సర్పంచ్లు, పార్టీనాయకులు, వార్డులలో కౌన్సిలర్, ఇన్చార్జిల వరకు ఇదే పరిస్థితి. జనం పైకి అంత బాగానే ఉంది అనిపిస్తున్నప్పటికీ లోపల ఎవరికి ఓటేశారు? ఎవరికి కాటేశారు ? అనేది ఇతమిద్ధంగా తెలియడం లేదు. మొత్తం మీద నిజాయితీగా పనిచేసిన వారు ధైర్యంగా ఉంటే, ప్యాకేజీ స్టార్లకు మాత్రం వళ్ళు కుదురుగా లేదు అని పార్టీ కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు.

## అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

మొదటి పేజి తరువాయి

మీడియా సమావేశంలో తెలిపారు.మూడు మండలాల్లో సమస్యాత్మక ప్రాంతాలలో అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు చేపడతామన్నారు.ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ గొడవలు లేకుండా గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని మూడు మండలాల పార్టీ నాయకులను పిలిచి అవగాహన కల్పించడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లిఖర్జున రావు తెలిపారు.విలేకరుల సమావేశం లో ఎస్ఐ కోటయ్య కూడా పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదం.. ముగ్గురికి తీవ్ర గాయాలు

అగ్ని న్యూస్,కొనకనమిట్ల :కొనకనమిట్ల మండలం చిన్నారికట్ల జంక్షన్ దగ్గర గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.బైక్ పై ఆగి ఉన్న ముగ్గురిని అదుపుతప్పిన కారు ఢీకొట్టింది.ఈ ప్రమాదం లో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగ వారిని పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## ఏపీ లో జూన్ 4న ర్యాలీలు, ఊరేగింపులు రద్దు

అగ్ని న్యూస్,అమరావతి :ఏపీలో జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో పలు జిల్లాల ఎస్పీలు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ రోజున ర్యాలీలు, ఊరే గింపులకు అనుమతులు రద్దు చేస్తున్నట్లు పోలీస్ శాఖ ప్రకటించింది. అలాగే బాణసంచా విక్రయంపై కూడా నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. టపాసులు విక్రయించినా,కాల్చినా బాధ్యులపై కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## నిబంధనలకు విరుద్ధంగా పెట్రోల్ డీజిల్ అమ్మకం

అగ్ని న్యూస్,కొమరోలు: పట్టణంలోని పెట్రోల్ బంకుల యాజమాన్యాలు నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయి.ఎన్నికల కమిషన్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నాయి. అల్లర్లు గొడవలు జరగకుండా అధికారులు పెట్రోల్ బంకులలో డీజిల్ పెట్రోల్ ను బాటిల్లకు పట్టకూడదని ముందస్తుగా పెట్రోల్ బంకులకు అధికారులు నోటీసులు ఇచ్చారు.కానీ కొమరోలు లోఅందుకు విరుద్ధంగాపెట్రోల్ బంకుల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయి.ఇష్టానుసారంగా డ్రమ్ములు, బాటిళ్ళు, క్యాన్లలో పెట్రోల్ డీజిల్ పడుతూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. మరి నిబంధనలు ఉల్లంఘన పై ఉన్నత అధికారులు స్పందిస్తారో లేదో..?






# గిద్దలూరు అర్బన్ కాలనీలో కార్డెన్ సెర్చ్



అగ్ని న్యూస్,గిద్దలూరు: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోని అర్బన్ కాలనీలో గిద్దలూరు అర్బన్ సిఐ సోమయ్య ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సోదాలలో సరైన ధ్రువపత్రాలు లేని ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భముగా సీఐ వీర సోమయ్య మాట్లాడుతూ సరి అయిన పత్రాలను పోలీస్ స్టేషన్ లో చూపించి వారీ ద్విచక్ర వాహనాలను తీసుకుని పోవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఎస్ ఐ నాయుడు, ఏ ఎస్ ఐ రంగయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యలక్ష్మి కాలనీ లో కార్డన్ సెర్చ్




అగ్ని న్యూస్,మార్కాపురం: సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాజ్యలక్ష్మి కాలనీ లో గురువారం పట్టణ పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సరైన డాక్యుమెంట్లు లేని 15 బైక్ లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలని కాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రత్యేక బలగాలు, అగ్నిమాపక సిబ్బందితో మాక్ డ్రిల్



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని వైస్సార్ సర్కిల్ లో గురువారం ఏఎస్పి అశోక్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాలు, అగ్నిమాపక సిబ్బందితో మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రస్తుతం ఎన్నికల ఫలితాల ముందు, తరువాత అల్లర్లు సృష్టించినా, హింసకు పాల్పడినా లాఠీ ఛార్జ్, పొగ బాంబులు, రబ్బరు బుల్లెట్లు, కాల్పులు ఉంటాయని మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. ఎవరైనా ఎన్నికల ఫలితాల ముందు కానీ,తరువాత కానీ హింసాత్మక ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నైపుణ్యం,సామర్థ్యం,పోటీ తత్వంతో ఉన్నత శిఖరాలు

## - జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే 2024




అగ్ని న్యూస్,మార్కాపురం: విద్యార్థులు నైపుణ్యం, సామర్థ్యం, పోటీ తత్వం కలిగి ఉంటే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఐఐఐటీ ఒంగోలు డైరెక్టర్ డా.భాస్కర్ పటేల్ అన్నారు.స్థానిక జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన 23 వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ఐఐఐటీ ఒంగోలు డైరెక్టర్ డా.భాస్కర్ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల నిర్వహించిన గౌరవ వందనాన్ని అయన స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన 2020 అడ్మిటెడ్ బ్యాచ్ కి గ్రాడ్యుయేట్ పత్రాలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థికి జాబ్ అనేది షార్ట్ టర్మ్ అని కెరీర్ అనేది లాంగ్ టర్మ్ అని.ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని ప్రతి ప్రశ్న కు జవాబు ఆలోచన ద్వారా సమాధానం కనుగొనాలని పిలుపునిచ్చారు.ఆటిట్యూడ్, బిహేవియర్,క్లారిటీ అండ్ కమ్యూనికేషన్ వంటి సుగుణాలను కలిగి ఉంటే జీవితం లో రాణించ వచ్చు అన్నారు.కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డా . సి హెచ్ రాజబాబు, డీన్ అకడమిక్స్ డా.యం. మస్థానయ్య, వివిధ విభాగాధిపతులు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు

### - సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కు అన్ని పార్టీల నాయకులతో ఎస్పీ సమావేశం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం:జూన్ 4 న జరగనున్న ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా కౌంటింగ్ అనంతరం జిల్లాలో ఎలాంటి ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ హెచ్చరించారు. పట్టణంలోని వినుకొండ రోడ్ నందు గల మంజునాథ్ గార్డెన్స్ లో పోలీసులు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా నాయకులకు, ప్రజలకు పోలీసులు పలు సూచనలు తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సమస్యాత్మక గ్రామాలలో, ముఖ్యమైన ప్రదేశాలలో, ప్రధాన కూడళ్లలో పోలీస్ బలగాలతో పికెట్ లను ఏర్పాటు చేస్తున్నాం అని ఎస్పీ తెలియజేశారు. ఎన్నికల కోడ్ ఉన్నందున బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదన్నారు.ముందస్తుగా కొందరు నాయకులకు తాము బైండోవర్, నోటీసులు అందజేశామని గుర్తు చేశారు.తమ గ్రామాలలో బయట వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. చిన్న చిన్న గొడవలను పెద్దగా చేయొద్దని కోరారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఎన్నికల కౌంటింగ్ సమయంలో భాద్యతగా వ్యవహరించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ వారికి సహకరించి, వారి ముందస్తు సూచనలు, సలహాలు పాటించాలని జిల్లా ఎస్పీ, ఆర్ ఓ శ్రీలేఖ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి శ్రీలేఖ అడిషనల్ ఎస్పీ యం యస్ ఎస్ అశోక్ బాబు, డి ఎస్ పి బాల సుందర్ రావు, సి ఐ లు, ఎస్సై లు, పోలీసు సిబ్బంది, అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బుడ్డపల్లి లో కార్డన్ సెర్చ్



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని బుడ్డపల్లి లో పొదిలి సిఐ మల్లికార్జున్ అధ్వర్యంలో గురువారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. తర్లుపాడు ఎస్ఐ వేముల సుధాకర్ తో పాటుగా సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా సరైన ధృవీకరణ పత్రాలులేని వాహనాలను సీజ్ చేశారు.

## అల్లర్లకు పాల్పడవద్దు.. జీవితాలు నాశనం చేసుకోవద్దు

### - మాక్ డ్రిల్ తో ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు




అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: పట్టణంలో మధ్యాహ్నం 12:30 సమయంలో గుంపులు గుంపులుగా కొందరు పోలీసులు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. వారికి ఎదురుగా పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి నిరసనకారులను వెల్లిపోవాలని గట్టిగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అంతలోనే నిరసన కారులు  తమ వద్ద ఉన్న రాళ్ళు, పెట్రోలు బాటిల్లను పోలీసులపై విసిరారు. దీనితో పట్టణ ప్రధాన రహదారిలో ఏం జరుగుతుందో అర్థం కాక ప్రజలంతా  పరుగులు తీశారు.పోలీసులు  ఆందోళనకారులపై లాటి చార్జి చేపట్టారు.  టియర్ గ్యాస్ ను ప్రయోగించారు. ఫైర్ ఇంజన్ తో నిరసన తెలియజేస్తున్న వారిపై  నీరు చిమ్మిన పోలీసులపై ఆందోళన కారులు అడ్డం తిరగడంతో పోలీసులు గాలిలో కాల్పులు జరిపారు. నిరసనకారులను అదుపులోకి తీసుకుని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు . ఇదంతా  జిల్లా అదనపు ఎస్పీ అశోక్ బాబు ఆధ్వర్యంలో అల్లర్లకు పాల్పడితే పోలీసులు ఎలా ఎదుర్కొంటారు అని మాక్ డ్రిల్  కార్యక్రమాన్ని  నిర్వహించారు. డిఎస్పి బాల సుందర్రావు మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశాన్ని ఎటువంటి ఘర్షణలు జరగకుండా ప్రత్యేక చర్యలు ఈపాటికి తీసుకున్నట్లు తెలిపారు. అల్లర్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కౌంటింగ్ అనంతరం సైతం ఎటువంటి ఘర్షణలకు పాల్పడిన దౌర్జన్యాలు చేసిన అటువంటి వారిపై చర్యలు ఉంటాయని అన్నారు. ముఖ్యంగా ప్రతి కార్యకర్త సోదరుభవంతో మెలగాలన్నారు. కౌంటింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. కౌంటింగ్ అనంతరం కూడా నాయకులు కార్యకర్తలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. పశ్చిమ ప్రకాశంలో నిత్యం కార్బన్ స్విచ్ కార్యక్రమం జరుగుతూనే ఉందని అనుమానితులను అనుమతి పత్రాలు లేని వాహనాలను గుర్తించి స్టేషన్కు తెస్తున్నట్లు తెలియజేశారు. గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని అల్లర్లకు పాల్పడి జీవితాల్లో నాశనం చేసుకోవద్దు అని ఆయన కోరారు. కార్యక్రమంలో సిఐ రాములు  నాయక్  ఎస్సై సుదర్శన్ లతో పాటు  స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## స్కూళ్లు తెరిచిన రోజే పుస్తకాల పంపిణీ



అగ్ని న్యూస్, అమరావతి:  ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేసేందుకు ఉచిత పాఠ్య పుస్తకాలు సిద్ధమయ్యాయి. ఇప్పటికే మండల స్టాక్ పాయింట్లకు చేరుతున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం మొదటి సెమిస్టర్కుఅవసరమైన 3.12 కోట్ల పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. జూన్ 12న స్కూళ్ల తెరిచిన రోజు నుంచే వీటిని పంపిణీ చేపట్టనున్నారు. కాగా ప్రైవేట్ స్కూళ్లకు అవసరమైన పాఠ్య పుస్తకాలను రెండు రోజుల్లో విడుదల చేయనున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే  only soft copy

# ఓట్లను ఎలా లెక్కిస్తారు.. రౌండ్‌లను ఎలా నిర్ణయిస్తారు..?



## - అందరి దృష్టి కౌంటింగ్ పైనే!





అగ్ని న్యూస్, విజయవాడ: ఎన్నికల కౌంటింగ్‌కు పకడ్బంధీ ఏర్పాట్లు చేసింది ఎన్నికల సంఘం. చీమచిటుక్కువన్నా సరే ఇట్టే పసిగట్టేలా మూడెంచల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు సహా కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులతో హై సెక్యూరిటీ కొనసాగుతోంది. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌ల లోపల, బయట సీసీ కెమెరాలు అమర్చి ప్రత్యేక నిఘా ఉంచారు. స్ట్రాంగ్ రూంలోకి వెళ్లేందుకు ఓకే ఎంట్రీ, ఎగ్జిట్ ఉండేలా ఏర్పాట్లు చేయడంతోపాటు స్ట్రాంగ్ రూంకు డబుల్ లాక్ సిస్టమ్ పెట్టారు.అంతేకాదు కౌంటింగ్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.అయితే ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత అధికారులు ఓట్ల లెక్కింపులో ప్రతీ అంశాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలిస్తారు. ఎన్నికల సంఘం నిబంధన మేరకు ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు షురూ అవుతుంది. కానీ దీనికోసం ముందు నుంచే కసరత్తు జరుగుతుంది. లెక్కింపునకు 4 గంటలకు ముందు అధికారులు తమ పనుల్లో నిమగ్నమవుతారు. సిబ్బంది తమకు కేటాయించిన లెక్కింపు కేంద్రాలకు ఉదయం 4 గంటలకు వెళ్లాలి. 5 గంటలకు వారికి లెక్కింపు చేయాల్సిన టేబుల్స్ చూపిస్తారు. సంబంధితనియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సిబ్బందితో ప్రమాణం కూడా చేయిస్తారు. లెక్కింపులో గోప్యత పాటిస్తామని వారు చెబుతారు. 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మ్మొదలవుతుంది. గం.8.30ల వరకూ ఇది కంటిన్యూఅవుతుంది. పోస్టల్ ఓట్లు ఎక్కువ ఉండి సమయం పడితే ఆ లెక్కింపు కొనసాగిస్తూనే ఈవీఎంల ఓట్ల లెక్కింపు కూడా చేస్తారు.ఒక నిమిషానికి 3 పోస్టల్ బ్యాలెట్‌లు లెక్కిస్తారని అంచనాగా ఉంది.

## రౌండ్లను ఎలా నిర్ణయిస్తారు..?

నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాలను, వాటి పరిధిలో పోలైన ఓట్లు ప్రాతిపాదికన ఎన్ని రౌండ్‌లు కావాలో నిర్ణయం తీసుకుంటారు. ఒక్కో రౌండ్‌కు 30 నిమిషాల సమయం వరకూ పడుతుంది. 14 -15 టేబుళ్లపై లెక్కింపు చేస్తారు. ఒకసారి మొత్తం టేబుళ్లపై ఉన్న ఈవిఎంల లెక్కింపు పూర్తయితే ఒక రౌండ్ పూర్తయినట్టుగా నిర్ధారిస్తారు.

## వి వి ప్యాట్ స్లిప్పుల లెక్కింపు ఎలా?

ఓటింగ్ పట్ల విశ్వాసాన్ని మెరుగుపరచడానికి 2013లో ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రైల్ (వివిప్యాట్) సిస్టమ్‌ని ఈవియం లకు జోడించారు. వివిప్యాట్ సిస్టమ్ అభ్యర్థి పేరు, ఎన్నికల చిహ్నాన్ని కలిగి ఉన్న ప్రింటెడ్ పేపర్ స్లిప్‌ను రూపొందిస్తుంది. ఈవీఎంల లెక్కింపు పూర్తయిన అనంతరం వీవీప్యాట్‌ల స్లిప్పుల లెక్కిస్తారు. నియోజకవర్గంలోని పోలింగ్‌కేంద్రాల నెంబర్స్‌ను చీటీలపై ్తరు. ఏయే వీవీ ప్యాట్ స్లిప్పులు లెక్కించాలో లాటరీ ద్వారా నిర్ణయం తీసుకుంటారు.ఈవీఎంల లెక్కింపులో వచ్చిన ఒట్లు వివిప్యాట్ ల స్లిప్‌ల ఓట్లను చూస్తారు. ఏద్దైనా వ్యత్యాసం ఉంటే మళ్లీ స్లిప్పులను రెండోసారి లెక్కపెడతారు. ఇలా మూడు సార్లు చేస్తారు. అప్పటికీతేడా వస్తే స్లిప్పులలోని లెక్కనే పరిగణనలోకి వెళ్తుంది. అయితే ఇక్కడ గమనించాల్సింది ఏంటంటే.. ఈవీఎంల లెక్కింపుతో అనధికారికంగా ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయో అర్థమవుతుంది. కానీ వీవీప్యాట్ స్లిప్పుల లెక్కింపు పూర్తయ్యే దాకా అధికారికంగా ప్రకటించడం అనేది ఉండదు.ఎన్నికల్లో ఒక రౌండ్ ఫలితాలు ఈసీ అధికారికంగా ప్రకటించాలంటే 30 నుంచి 45 నిమిషాల సమయం పడుతుంది. రౌండ్ పూర్తి అయిన తర్వాత అన్ని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలి. మైక్రో అబ్జార్వర్, కేంద్ర ఎన్నికల పరిశీలకుల సంతకాలు చేయాలి. ఆ తర్వాత ఏవైనా ఈవీఎంలలోని ఓట్లను ఎన్నికల పరిశీలకుడు ఫలితాల రికార్డులతో పరిశీలిస్తారు. ఈవీఎంలలో వచ్చిన ఓట్లు,వీవీ ప్యాట్లలో వచ్చిన ఓట్లు సరిపోవాలి. ఆ తర్వాత ఏజెంట్లు ఎవరికి అభ్యంతరం లేదని చెప్పిన తర్వాత ఆర్వో రౌండ్ ఫలితాలు అధికారికంగా ప్రకటిస్తారు. ఈ ప్రక్రియలో ఏద్దైనా అభ్యంతరం ఉంటే ఓట్ల లెక్కింపు చాలా ఆలస్యం అవుతుంది.

## ఓట్ల లెక్కింపు ఇలా

ఒకో ఈవీఎంలో వెయ్యి నుంచి 1200 ఓటు ఉంటాయి.రౌండ్ కి 14టేబుల్స్ మీద.. అంటే 14,000 నుంచి 15,000 ఓట్లు తెలుస్తాయి.లక్ష ఓటర్లు ఉంటే 8 నుంచి 10 రౌండ్లలో ఫలితం వస్తుంది.రెండు లక్షలు ఉంటే 16లేదా 20 రౌండ్లలో ఫలితం వెలువడుతుంది భీమిలి, గాజువాక లాంటి మూడు లక్షల ఓట్లు ఓటర్లు ఉన్న చోట 24 రౌండ్లు ఉండచ్చు.

## ఓట్ల లెక్కింపు బాధ్యత ఎవరిది?

ఒక నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ అధికారి బాధ్యత వహిస్తారు. ఇందులో ఓట్ల లెక్కింపు కూడా ఉంటుంది. రిటర్నింగ్ అధికారి ప్రభుత్వ అధికారి లేదా రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి ప్రతి నియోజకవర్గానికి భారత ఎన్నికల సంఘం చేత నామినేట్ చేయబడిన స్థానిక అధికారి అయి ఉంటారు.కౌంటింగ్ ఎక్కడ జరుగుతుంది?పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి ఓట్లను లెక్కించే స్థలాన్ని రిటర్నింగ్ అధికారినిర్ణయిస్తారు. కౌంటింగ్ తేదీ, సమయం కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా నిర్ణయించడం జరుగుతుంది. ఆదర్శవంతంగా ఒక నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపును ఒకే చోట చేయాలి. ప్రాధాన్యంగా ఆ నియోజకవర్గంలోని రిటర్నింగ్ అధికారి ప్రధాన కార్యాలయంలో చేయాలి. ఇది రిటర్నింగ్ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించాల్సి ఉంటుంది. అయితే, ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలో సరాసరి 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉంటాయి. ఈ పరిస్థితిలో రిటర్నింగ్ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో వివిధ అసెంబ్లీ సెగ్మెంట్‌లకు ఒకే చోట కానీ, వేర్వేరు స్థానాల్లో కానీ లెక్కింపు జరుగుతుంది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్
శ్రీరస్తు
శుభమస్తు
అవిఘ్నమస్తు
హనుమాన్ జయంతి సందర్భముగా
20 అడుగుల భారీ
హనుమాన్ విగ్రహంతో
అంగరంగ వైభవంగా...
స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ క్రోధి నామ సంవత్సర
వైశాఖ బహుళ దశమి శనివారం
హనుమాన్
శోభాయాత్ర
ది. 01-06-2024
శనివారం సా॥ 4 గం॥లకు
మార్కాపురం పట్టణంలో
తర్లుపాడు రోడ్ నందు గల
ఆంజనేయస్వామి దేవాలయం
నుండి శోభాయాత్ర ప్రారంభమగును.
జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appcinted Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org

V GROW
DEVELOPERS

సిరి క్షేత్రం



తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

60 ఎకరాల విస్తీర్ణంలో

గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే

మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్

మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.

కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ

ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా



A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur

ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం



A.KRISHNA CHAITANYA
Sec & Correspondent

THE EDGE IN KNOWLEDGE

KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI

| | |
|---|---|
| B.TECH | |
| CSE | - 180 |
| ECE | - 90 |
| AI&ML Artificial Intelligence & Machine Learning | - 60 |
| CSE-AI Artificial Intelligence | - 60 |
| Civil | - 30 |
| M.TECH | |
| VLSI & EMBEDDED SYSTEMS | - 18 |
| MBA | - 60 |

100% PLACEMENTS

EAPCET/ECET CODE
KCIT

MBA/ICET CODE
KCIM

Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam

మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)